విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 26, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తాం

- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తాం
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తీర్మానంపై చర్చ
- తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.
- రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు
- కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.14వేలు
- దివ్యాంగులకు రూ.3వేల నుంచి రూ.6వేలు పింఛను
- రూ.33వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు
- 3ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని అమలు చేస్తాం
- 16 వేల 384 పోస్టులతో త్వరలోనే మెగా డీఎస్సీ
- అసెంబ్లీ సమావేశాలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి.



అక్షర విజేత, వెలగపూడి

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తీర్మానంపై చర్చలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ, తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 14వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3వేల నుంచి రూ. 6వేలు పింఛను పెంచామన్నారు.సాధారణ పింఛన్‌ను రూ. 3వేల నుంచి 4వేలకు పెంచామన్నారు. రూ. 33వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు.వైసీపీ ప్రభుత్వం వచ్చాక..

-మిగతా 2లో



## ద్వారపూడిలో 60అడుగుల ఆదియోగి విగ్రహం..

- రేపే భక్తులకు అంకితం
- 60అడుగుల ఎత్తు, 100అడుగుల వెడల్పు
- భారతదేశంలో మూడో అతి పెద్ద విగ్రహం
- విగ్రహం వెనుక భాగంలో లోపలకు ప్రవేశమార్గం

అక్షర విజేత,ద్వారపూడి

ద్వారపూడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ద్వారపూడిలో ఆంధ్ర శబరిమలగా ప్రసిద్ధిచెందిన అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదియోగి విగ్రహాన్ని శివరాత్రికి ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.భారతదేశంలో అతిపెద్ద ఆదియోగి విగ్రహాలు కర్ణాటక రాష్ట్రంలో బెంగళూరు, తమిళనాడు రాష్ట్రంలో కోయంబత్తూరులో 112అడుగుల ఎత్తయినవి ఉండగా.. ద్వారపూడి అయ్యప్ప దేవాలయంలో 60అడుగుల ఎత్తు, 100అడుగుల వెడల్పుతో మూడో అతి పెద్ద విగ్రహం రూపుదిద్దుకుంటుంది.

-మిగతా 2లో



## నేటి నుంచి రెండు రోజుల కడపలో జగన్ టూర్

అక్షర విజేత,కడప

కడప జిల్లాలో మాజీ సీఎం జగన్ రెండు రోజుల పర్యటన ఉండనుంది.ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయింది. ఇవాళ మ.12 గంటలకు పులివెందుల నివాసానికి చేరుకోనున్నారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. కడప జిల్లా పర్యటనలో పలు ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొననున్నారు జగన్.అనంతరం పులువెందుల నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటించను న్నారు. రాత్రికి పులివెందులలో బసచేయనున్నారు. రేపు గుంత బజార్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఎల్.వి ప్రసాద్ ఐ హాస్పిటల్‌ను ప్రారంభించ నున్నారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. ప్రారంభం అనంతరం హెలి కాప్టర్‌లో బెంగళూరుకు పయనం అవుతారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.

## కేజీవీపీలో ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం





# వైసీపీకి అసెంబ్లీలో అడుగుపెట్టే అర్హత లేదు

- ఏపీలో కూటమి ప్రభుత్వంకు వచ్చిన కష్టమేమీలేదు
- రానున్న 15ఏళ్లు ఎన్డీఏ కూటమి అధికారం
- ఎన్డీఏ సభ్యులు 164మంది చాలా బాధ్యతతో ఉనాము..
- చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రతి పథకం అమలవుతుంది.
- సామాన్యులకు వైద్య ఖర్చులకు రూ.25లక్షల బీమా సౌకర్యం
- జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

అక్షర విజేత, వెలగపూడి

గవర్నర్‌ను అవమానించిన పార్టీకి అసెంబ్లీలో అడుగుపెట్టే అర్హత లేదని జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ నిన్న వైసిపి ప్రవర్తించిన తీరును ఆయన ఎండగట్టారు.. వైసీపీ నేతలు ఇబ్బంది పెడుతున్నా గవర్నర్ నిన్న విజయవంతంగా ప్రసంగం పూర్తి చేశారని తెలిపారు. ఎన్డీఏ సభ్యులు 164 మంది చాలా బాధ్యతతో ఉన్నారు.. వైసీపీ నేతల తీరుపట్ల తమ తప్పు లేకున్నా గవర్నర్ కు తామంతా క్షమాపణలు చెబుతున్నట్లు తెలిపారు. గొడవలకు, బూతులకు వైసీపీ పర్యాయపదం అని పవన్ కళ్యాణ్ దుయ్యబట్టారు. ఇంతకాలం వారిని తట్టుకుని నిలబడినందుకు సీఎం చంద్రబాబుకు ఎన్నో గట్స్ ఉన్నాయి.. నిన్న నాకు వైసీపీ వైఖరి చూసి వివేకా హత్య, ప్రజావేదిక కూల్చివేత, ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ జడ్జీలపై పెట్టిన కామెంట్లు..

-మిగతా 2లో



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా గజ వాహన సేవ

అక్షరవిజేత,శ్రీశైలం :

శ్రీశైల ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు గజవాహనసేవ జరిపించబడింది.ఈ సేవలో శ్రీ స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి.గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం,

-మిగతా 2లో

## మావుళ్ళమ్మ అమ్మవారి హుండీలెక్కింపు(రూ.91,95,041)



5 లో

# సంక్షేమ పథకాలు అన్నిఅమలు చేస్తాం

అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93లక్షల మందికి దీపం 2అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ.20వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రస్తుతం గత ప్రభుత్వానికి సంబంధించి సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. స్వార్థ ప్రయోజనాల కోసం కలిసి పోటీ చేయలేదు.. రాష్ట్ర అభివృద్ధే తమ లక్ష్యమని అన్నారు. గత పాలనలో ఏపీ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేశారని సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి.. డబల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

**మరోవైపు.. గౌరవ సభను గౌరవించలేని సంస్కారం లేని పార్టీ వైసీపీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు దుయ్యబట్టారు.**

ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని వైసీపీ దిగజారి మాట్లాడుతోంది.. 11 మంది సభ్యులు సభలో 11 నిమిషాలే ఉన్నారని చంద్రబాబు తెలిపారు. వెంటిలేటర్ పై ఉన్న ఏపీని గాడిలో పెడుతున్నాం.. గత ప్రభుత్వం అసెంబ్లీని కౌరవ సభగా మార్చింది.. ప్రజామోదంతో మళ్లీ సభలో అడుగుపెట్టామని పేర్కొన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి మంచి తోడ్పాడు అందుతోందని వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తున్నాం.. ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని సీఎం తెలిపారు.మరోవైపు.. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం.. అన్న క్యాంటీన్లు మళ్లీ తెరిచి పేదల కడుపు నింపుతున్నామని అన్నారు. అంతేకాకుండా.. 16 వేల 384 పోస్టులతో త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. అదే విధంగా ఉద్యోగాల కల్పనపై కూడా దృష్టి పెడతామని సీఎం తెలిపారు. గ్రీన్ ఎనర్జీ హబ్ గా రాష్ట్రం మారుతుందని.. దీంతో ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నెలకు మూడు వేల ఉద్యోగ భృతి కూడా ఇస్తామన్నారు. మానవ వనరుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కాగా.. సీఎం చంద్రబాబు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపి ప్రభుత్వ ప్రాధాన్యత వివరించారు. అనంతరం.. అసెంబ్లీ సమావేశాలు శుక్ర వారానికి వాయిదా పడ్డాయి. అదే రోజు 2025-26 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు.

# వైసీపీకి అసెంబ్లీలో అడుగుపెట్టే అర్హత లేదు

దాడులు గుర్తొచ్చాయని తెలిపారు. అలాగే.. చంద్రబాబును జైల్లో పెట్టిన విధానం గుర్తొచ్చిందని పేర్కొన్నారు. జగన్ అయిదేండ్ల విధ్వంస కాండను ఎదుర్కొని నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వంకు వచ్చిన కష్టమేమీలేదని, రానున్న 15 ఏళ్లు ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంటుందంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోస్యం చెప్పారు. ఏపీలో ప్రతిపక్షం అనేది లేదని, ప్రజలు అందుకు అవకాశం ఇవ్వలేదన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తామని చెప్పుకొచ్చారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ లక్ష్యమని, ఏపీ ప్రజల పక్షాన ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం ఉంటుందన్నారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు వైసీపీ సభ్యులు ప్రవర్తించిన తీరుపై పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గవర్నర్ కు విలువ ఇవ్వని పార్టీకి అసెంబ్లీలోకి వచ్చే అర్హత లేదన్నారు. వైసీపీ సభ్యులు కావాలనే రాద్ధాంతం చేసి గవర్నర్ ప్రసంగ ప్రతులను చించివేశారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు చక్కని నిదర్శనమే వారికి వచ్చిన 11సీట్లు అంటూ పవన్ కళ్యాణ్ మరో మారు అసెంబ్లీలో వైసీపీ లక్ష్యంగా విమర్శలు చేశారు.కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుందని, రాష్ట్ర ప్రజల కోసం కూటమి ప్రభుత్వం చేయాల్సిన ప్రతి పనిని పూర్తి చేస్తుందన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రతి పథకం అమలవుతుందని, రాష్ట్ర ప్రజలకు పవన్ భరోసానిచ్చారు. చిన్నచిన్న కుటుంబాలలోనే ఎన్నో సమస్యలు ఉంటాయని, కూటమిలో ఉన్న సమస్యలను తాము కూర్చొని చర్చించుకుంటామన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అంటేనే ఒక ఛాలెంజ్ అంటూ ప్రసంగించిన పవన్.. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఎన్డీఏ కూటమి కలిసి ఉంటుందంటూ తేల్చి చెప్పారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామని, విలువలతో కూడిన రాజకీయాలు చేసేందుకు కూటమి ఎప్పుడు ముందుంటుందన్నారు.గత ప్రభుత్వ నిర్వాకంతో రాజధాని నిర్మించుకోలేని పరిస్థితిలో రాష్ట్రం తీవ్ర సంక్షోభంలోకి వెళ్ళిందన్నారు. సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా కూటమి ప్రభుత్వం నపయనిస్తున్నదని తెలిపారు. కొంత కాలంగా రాష్ట్రంలో ఆర్థిక సుస్థిరత లేదని చెప్పారు. రాష్ట్రంలో కులగణనతో పాటు స్కిల్ గణన కూడా జరగాలని కోరుకుంటున్నామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు కూడా జరిగిందని అన్నారు. మరోవైపు.. సామాన్యులకు వైద్య ఖర్చులు భారం కాకూడదని రూ.25 లక్షల బీమా సౌకర్యం కల్పించామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమస్యలు ప్రధాని దృష్టికి తీసుకువెళ్ళామని అంటూ కేంద్రం నుంచి తమకు సంపూర్ణ సహకారం అందుతున్నదని పవన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో కులాల ప్రస్తావన తప్పా, ఆంధ్రులు అనే భావన లేదని అంటూ ఒక్క విశాఖ ఉక్కు విషయంలోనే ఆంధ్రులు అనే భావన వచ్చిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్నందుకు ఇంగ్లీషు, హిందీలో ప్రధాని మోడీకి పవన్ ధన్యవాదాలు తెలిపారు. ఇక అసెంబ్లీలో అధికార ప్రతిపక్ష పాత్ర తామే పోషిస్తామని తెలిపారు. కూటమి సభ్యుల్లో విభేదాలు ఉండచ్చు.. అందరూ కలిస్తేనే అభివృద్ధి అని పేర్కొన్నారు. మనం బలంగా ఉంటేనే బ్యూరోక్రసి బలంగా ఉంటుందని చెప్పారు. 15ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందన్నారు.

# ద్వారపూడిలో 60అడుగుల ఆదియోగి విగ్రహం..

ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 5.30 గంటలకు విగ్రహం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదియోగి విగ్రహం వెనుక భాగంలో లోపలకు ప్రవేశమార్గం ఉంది. అందులో శివలింగం ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ ధ్యానం చేసుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు.ద్వారపూడిలో ఏర్పాటు చేసిన ఆదియోగి విగ్రహం అందరినీ ఆకట్టుకుంటుంది. శివరాత్రికి ఈ విగ్రహాన్ని ప్రారంభించడానికి సన్నాహాలు పూర్తి అయ్యాయి. భారతదేశంలో అతి పెద్ద ఆదియోగి విగ్రహాలలో ఈ విగ్రహం మూడోవది. ఆదియోగి విగ్రహం వెనుక భాగంలో లోపలకు ప్రవేశమార్గం ఉంది. ఇందులో శివలింగం ఏర్పాటు చేశారు. ఆదియోగి విగ్రహానికి ఎదురుగా వినాయకుడు, కుమారస్వామి విగ్రహాలు నమస్కరిస్తున్నట్లు ఏర్పాటు చేశారు. విగ్రహానికి నాలుగు పక్కల వశిష్ఠ మహర్షి, అత్రి మహర్షి, గౌతమ మహర్షి, కశ్యప బ్రహ్మరుషి భరద్వాజ మహర్షి, జమదగ్ని మహర్షి, విశ్వామిత్ర మహర్షి, వాల్మీకి విగ్రహాలు ధ్యానం చేస్తున్నట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలో అర్ధనారీశ్వర విగ్రహం, వినాయకుడు, కుమారస్వామి, నటరాజ విగ్రహం, కృష్ణార్జునులు, అనంత పద్మనాభస్వామి , నంది విగ్రహాలు ఉన్నాయి. కాగా.. ఆకట్టుకుంటున్న ఆదియోగి విగ్రహాన్ని దర్శించడానికి భక్తులు క్యూ కడుతున్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా గజవాహన సేవ



చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ కర్ణాటక డోలు కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గౌరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయటం జరిగింది.



# కేజీవీపీలో ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం







**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :**

మర్రిపాడు మండల కేంద్రం లోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా చదువుల తల్లి సరస్వతి దేవి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు సంగీత నృత్యల తో అందరినీ అలరించారు.సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యసంవత్సరంలో మంచి ఫలితాలు సాధించాలని పూజారిచే ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది అని విద్యార్థునీలు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి విద్యాలయానికి మంచి పేరు తీసుకరావాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సరస్వతి దేవి పూజకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని లు పాల్గొన్నారు.

# హైకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ని ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు



**అక్షర విజేత ఎమ్మిగనూరు**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం లోని గాంధీ నగర్ లోని గల ఆఫీసు నందు హైకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రజా సమస్యలను గూర్చి చర్చించడం జరిగింది. ఎమ్మిగనూరులో తాసిల్దార్ ఆఫీస్ లోని పేరుకుపోయిన అవినీతిని గురించి మరియు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు పేరుకుపోయిన అవినీతి గురించి చర్చించి వాటిపై ఉన్నతాధికారులకు అలాగే అవసరమైతే హైకోర్టు నందు కూడా అప్పిలు చేసి సామాన్య ప్రజలకు న్యాయాన్ని అందించే దిశగా వారు చర్చలు జరిపారు. హైకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్ధరాత్రి మహిళ ఒంటరిగా సంచరించిన రోజే స్వాతంత్రం వచ్చినట్లునే గాంధీజీ . ఎలా అయితే పేర్కొన్నారు అలాగే ప్రతి సామాన్యునికి న్యాయం అందిన రోజే నాకు కూడా స్వాతంత్రం వచ్చిన రోజు అని ఆయన పేర్కొన్నారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్ మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో దళారుల మధ్యవర్తిత్వం ఎక్కువైందని వారిని కట్టడి చేయకపోతే ఇదే అంశాన్ని అవసరం అయితే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకుడు ప్రసన్నకుమార్ యేసు రాజు మరియు రమేష్ లు పాల్గొనడం జరిగింది.

# సిపిఐ భూ పోరాటాలకు అండగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్డి విజయ జ్యోతి



◆ గుడిసె వాసుల సమస్యలను ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాను
◆ సంవత్సర కాలంగా కాపురమున్న గుడిసె వాసులపై రెవిన్యూ అధికారులు ఒత్తిడి ఆపాలి



అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో

బద్వేల్ నియోజకవర్గం లోని గోపవరం మండలం పి పి కుంట వద్ద గల సంవత్సర కాలంగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని అదేవిధంగా బద్వేల్ మండలం సి కొత్తపల్లి గ్రామ పొలంలో పేదలు చిన్నపాటి రేకుల షెడ్లు తీసుకొని నివసిస్తున్న పేదలపై రెవెన్యూ అధికారులు కన్నెర్ర చేస్తూ గుడిసెలను రూములను కూల్చివేస్తామని చెప్పడం హేయమైన చర్యని దీన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి తెలిపారు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో పి పి కుంట, సి కొత్తపల్లి జరుగుతున్న భూ పోరాటాలను ఐదు రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాలను ఆమెసందర్శించారు ఈ దీక్షలు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..... గోపవరం మండలం పి పి కుంట వద్ద సంవత్సర కాలంగా ఇండ్లు లేనినిరుపేదలు సర్వేనెంబర్ 15 61 నందు దాదాపు 400 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారని మౌలిక సౌకర్యాలైన కరెంటు నీళ్లు రోడ్లు లేకపోయిన చిమ్మ చీకట్లో పేదల బ్రతుకులు సాగిస్తూ ఉంటే అలాంటి వారిపై రెవెన్యూ పోలీస్ అధికారులు వాటిని కూల్చివేస్తామని హెచ్చరిక జారీ చేయడం సరికాదని వారి న్యాయబద్ధమైన సమస్యకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని ఆమె తెలిపారు అదే విధంగా సి కొత్తపల్లి గ్రామ పొలంలో 250 ఎకరాలు అధికార ప్రతిపక్ష పార్టీలు



ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసి కంచెలు వేసుకొని జామాయిల్ చెట్లు, జామ మామిడి చేసుకుని అనుభవిస్తూ ఉంటే కనీసం వాటిని స్వాధీనం చేసుకోకపోగా ఏ ఒక్కరి పైన ఒక కేసైనా కట్టినారా అని ఆ ప్రశ్నించారు పాలకులకు అధికారులకు చిత్తశుద్ధి ఉంటే కబ్జాదారుల భరతం పట్టి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆమె కోరారు నిజమైనటు వంటి ప్రజలకు అండగా దండగ ఉండేది కేవలం కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ అని ఈ పేదల సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పి.పి కుంట భూ పోరాట కన్వీనర్ పీ.వీ రమణ సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య మహిళా సమైక్య నాయకురాలు విజయమ్మ నాయకులు వెంకటయ్య ఓబులేసు గురయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ సుబ్బరాయుడు శివ నరసింహ రామసుబ్బారెడ్డి నరసయ్య రవి పాల్గొన్నారు

# దేవాదాయభూముల్లో కట్టెల దొంగలు



అక్షరవిజేత ఆత్మకూరు:

ఇటీవల మర్రిపాడు మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో ప్రభుత్వ దేవాలయ భూములలో కట్టెలు కొట్టి అక్రమంగా అమ్ముకుంటున్నారని పలు పేపర్లో వచ్చిన కథనాలకు అధికార యంత్రాంగం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తుందని విమర్శలు వెలివెత్తుతున్నాయి. విచ్చల విడిగా దేవాదయ భూమిలో కట్టెలు కొట్టి పల్లవోలు గ్రామానికి చెందిన ముప్పాళ్ల జయవర్ధన్ అనే వ్యక్తి అమ్ముకుంటున్నారని గ్రామస్తులు వారిపై కంప్లైంట్ ఇవ్వగా కంప్లైంట్ ఇచ్చిన వాళ్ళని, పేపర్ లో న్యూస్ రాసిన వాళ్ళని నానా చెప్పలేని బూతులు వాడుతూ అసభ్య పదజాలం తో దూషించడం పై గ్రామస్తులు వారిపై మండిపడుతున్నారు. అధికారుల తక్షణమే చర్యలు తీసుకొని వారి యొక్క ఆగడాలను అదుపులో పెట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఐఐటి,జేఈఈ,నీట్ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు అవగాహన సదస్సు

అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో ఐఐటి, జేఈఈ, నీట్ (మెడికల్ )కు వెళ్లాలి అనుకునే విద్యార్థులకు ఉచిత అవగాహన సదస్సు ఈ నెల 27వ తేదీ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు శివ దుర్గ ఫంక్షన్ హాల్ కోటనందూరులో జరుగుతుందని ఏవీఎం కోచింగ్ సెంటర్ అధినేత అల్లు విష్ణుమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగే ఇంజనీరింగ్ మెడికల్ విద్యకు వెళ్లాలి అని కోరుకున్న వారికి ఈ అవగాహన సదస్సుకు హాజరైతే వారి భవిష్యత్తును ఏ విధముగా రూపొందించుకోవాలో తెలుస్తుందని, ఈ సదస్సుకు ఐఐటి ప్రొఫెసర్లు వచ్చి వివరాలు తెలియజేస్తారని తెలియజేశారు. కార్పొరేట్ కాలేజీ వారిలా కాకుండా ఫీజులు వసూలు చేయకుండా ఉచితంగా సదస్సు నిర్వహిస్తున్నామని, హైదరాబాదు వారిచే నిర్వహిస్తున్న ఈ సదస్సు ఏవీఎం కోచింగ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని, విద్యార్థులు అందరూ పాల్గొని మీ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని తెలియజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టండి

## గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కూటమి నాయకులు



అక్షర విజేత, దేవరపల్లి

ఉభయగోదావరి జిల్లా ల పట్టభదల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు. దేవరపల్లి మండలం దేవరపల్లి స్థానిక ఆనంద్ ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అభివృద్ధికి పట్టం కట్టాలని సూచించారు. కళాశాలలోని అధ్యాపకులకు బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు, మండల టిడిపి అధ్యక్షులు ఆంద్రు అనిల్,, టిడిపి నాయకులు సుంకర దుర్గారావు, ఉప్పులూరు రామారావు,, జనసేన మండల అధ్యక్షుడు కాట్నం గణేష్, ఓరుగంటి లక్ష్మీపతి రాజు, బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు దున్న సమన్ బాబు, గద్దె సుబ్రహ్మణ్యం, అనిశెట్టి గంగరాజు, జాజి మొగ్గల జీకే, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలి

మండలం ఎంపీపీ ఎల్ శ్రీనివాస్.
అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు లగుడు శ్రీనివాస్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలు నందు సోమవారం జరిగినది. సమావేశంలో వివిధ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులు పాల్గొన్నారు. శాఖల వారిగా సమీక్షలు మండల పరిషత్ అధ్యక్షులు నిర్వహించారు. విద్య, వ్యవసాయ, పశు వైద్యము, ఎన్ఆర్ఈజీఎస్ తదిత రులశాఖలో గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమము అమలు గురించి సమావేశము నందు చర్చించడం జరిగినది. మండల స్థాయి అధికారులు వారి శాఖ పరముగా నివేదిక సమర్పించారు. ముఖ్యముగా రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగాను, త్రాగునీరుకు ఆటంకం లేకుండా చూడాలని మరియు హ్యాండ్ బోర్లు రిపేర్ వస్తే వెంటనే రిప్లై చేయించవలసిందిగా అధికారులకు మండల పరిషత్ అధ్యక్షులు వారు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, ఈవోపీఆర్డి జయరాం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివాజీ, ఐ సి డి ఓ పిఓ శ్రీలత, ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఏపీఓ రాజగోపాల్, పీహెచ్ సి వైద్య అధికారిని యామిని కావ్య, తాండవ ఏఈ దుర్గా బాబు, ఎంఈఓ ఏవిఎస్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయం



అక్షరవిజేత,భీమవరం :

ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయముగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, ప్రజలు అందరూ భాగస్వాములై ప్లాస్టిక్ ను విడనాడి ఆరోగ్యమును పరిరక్షించుకోవాలని భీమవరం టు టౌన్ సిఐ కాళీచరణ్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలక్టరు వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నిషేద అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా బంటా కార్మికులతో ఉచిత వస్త్ర సంచులు (గుడ్డ) పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని నానాజీ ఎంటర్ప్రైజస్ ప్రాంగణములో నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ జిల్లా కలక్టర్ నాగరాణి జిల్లా యావత్తు ప్లాస్టిక్ విస్మరించేలా ఒక ఉద్యమంలా కృషి చేస్తున్నారని, దీనికి స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ అధికారులు, సంపూర్ణ సహకారంతో సేవలు అందిస్తూ వస్తున్నారన్నారు. అవగాహన ప్రచార కమిటీ సభ్యులు కంతేటి వెంకట్రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, తటవర్తి పెదబాబు, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ భీమవరం పట్టణంలో ప్లాస్టిక్ ను నిషేదించాలని, ప్రతి ఒక్కరు గుడ్డ సంచులనే వాడాలని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ప్లాస్టిక్ రహిత సమాజ ప్రతిజ్ఞ నిర్వహించి సుమారు 100 మంది బంటా కార్మికులకు ఉచిత వస్త్ర సంచులు (గుడ్డ) పంపిణీ చేసామని, దీనికి స్పందించి తటవర్తి భాస్కరరావు అండ్ సన్స్ అధినేత తటవర్తి పెదబాబు 1000 వస్త్ర సంచులకు సౌజన్యం అందించారని తెలిపారు. కార్యక్రమములో కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# పీవీ ఫ్యాషన్ అడ్డా జెంట్స్ వేర్' నూతన వస్త్ర దుకాణం



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,ఇటీవల మైలవరంలో 'పీవీ ఫ్యాషన్ అడ్డా జెంట్స్ వేర్' అనే పేరుతో నూతన వస్త్రదుకాణాన్ని ప్రారంభించారు. దుకాణ యాజమాన్యం ఆహ్వానం మేరకు,మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), జంపాల సీతారామయ్య, మంగళవారం ఈ దుకాణానికి విచ్చేశారు. అక్కడ విక్రయం కోసం ఉంచిన వస్త్రాలను పరిశీలించారు. వారి నూతన వ్యాపారం దినదిన ప్రవర్ధమానమై అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సోమేశ్వర స్వామి ఆలయానికి డస్ట్ బిన్స్,చీపుర్లు, ఫినాయిల్‌లు అందజేత




**అక్షరవిజేత,భీమవరం :**

మహాశివరాత్రి సందర్భంగా గునుపూడి పంచారమ క్షేత్రమైన ఉమా సోమేశ్వర స్వామి దేవస్థానంకు స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా డస్ట్ బిన్స్, చీపుర్లు, ఫినాయిల్ అందించే కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ, ఈవో రామకృష్ణంరాజు మాట్లాడుతూ భక్తులకు అన్ని సౌకర్యములు కల్పించామని, ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పాటించాలని స్వచ్ఛంద సంస్థలు ఈవిధంగా శానిటేషన్ సామాగ్రి అందివ్వడం గొప్ప విశేషమన్నారు. గత 20 ఏళ్లుగా దాతలను సమీకరించి రంగసాయి ఈ సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల రెండు దశాబ్దాలుగా శ్రీసోమేశ్వర, భీమేశ్వర స్వామి దేవస్థానాలకు పరిశుభ్రత సామాగ్రి అందిస్తున్నారని, ఈ ఏడాది కూడా ఫినాయిల్ బాటిల్స్, డస్ట్ బిన్స్, చీపుర్లు అందించారని తెలిపారు. గునుపూడి, భీమవరం ఉమా సోమేశ్వర బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు మిత్తిపాటి గున్నేశ్వరరావు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.




# న్యాయవాదులు కూటమి అభ్యర్థిని గెలిపించాలి





**అక్షరవిజేత,భీమవరం:**

ఉభయగోదావరి జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు వెంద్ర శ్రీనివాస్ కోళ్ల నాగేశ్వరరావు కోరారు.కూటమి నాయకులు భీమవరంలోని న్యాయస్థానాల వద్ద న్యాయవాదులను కలిసి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా కరపత్రాలను అందజేసి తమ మొదటి ప్రాధాన్యత ఓటును సీరియల్ నెంబర్ 1 వద్ద ఒకటి అంకిరాసి అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ కోళ్ల నాగేశ్వరరావు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ న్యూట్రన్ జనసేన జిల్లా కార్యదర్శి నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త చనమల్ల చంద్రశేఖర్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు బుద్ద నాగజగదీశ్వరరావు దాసరి ఆంజనేయులు కుటమి నాయకులు మెరగాని నారాయణమ్మ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు నీలాతి రమేష్ పాకా రమేష్ పెన్నాడ రమేష్ సయ్యద్ నసీమాబేగం మాదాసు కనకదుర్గ ఎండి షబీనా గంధం రాధ మల్లువలస రాము బొక్క శ్రీనివాస్ గూడూరి సుబ్బారావు నేదునూరి గంగాధర్ తిలక్ కొరిపల్లి శ్రీనివాస్ చొడిశెట్టి నారాయణస్వామి పడమట సోమేశ్వరరావు చెల్లబోయిన గోవింద్ భూపతిరాజు బుజ్జిరాజు వజ్జిపర్తి గురుమూర్తి డివిఎస్ఎన్ రాజు విజ్జురోతు రాఘవులు పడమట నరసింహమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థికి మద్దతుగా విస్తృత ప్రచారం





**అక్షరవిజేత,భీమవరం:**

తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి నాయకులు భీమవరం పట్టణంలోనీ వ్యాపార సముదాయాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ విజ్ఞానవంతులైన పట్టభద్రులు కుటమీ



ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పెరాబత్తుల రాజశేఖరంని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడుకు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు భీమవరం నియోజకవర్గ పరిశీలకుడు

దాసరి ఆంజనేయులు కుటమీ నాయకులు మేరగాని నారాయణమ్మ ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు వబిలిశెట్టి కనకరాజు కారుమూరి సత్యనారాయణ యద్దు ఏసుపాదం డివిఎస్ఎన్ రాజు చొడిశెట్టి నారాయణస్వామి సయ్యద్ నసీమాబేగం మాదాసు కనకదుర్గ ఎండి షబీనా చెరుకూరి కృష్ణంరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండండి

## తోట సీతారామలక్ష్మి





**అక్షరవిజేత,భీమవరం:**

తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా భీమవరం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ ల ఏజెంట్ల అవగాహన సదస్సును భీమవరం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక రోజున ఎన్డీఏ కూటమి ఓటింగ్ సరళిని గమనిస్తూ ఎన్నికల



ప్రక్రియ గురించి అవగాహన కల్పించారు. జనసేన జిల్లా కార్యదర్శి నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త చనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ దూరప్రాంతాలలో ఉన్న పట్టభద్ర ఓటర్లును సమీకరించి పోలింగ్ నకు తీసుకువచ్చి వారిచే మొదటి ప్రాధాన్యత ఓటును వేయించవలసిందిగా కూటమి నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈసమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ కూటమి నాయకులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ పుప్పాల వీరవెంకట నరసింహారావు వేంద్ర దివాకర్ పత్తి హరివర్ధన్ కత్తుల నీలేంద్ర కౌరవృద్విశంకర్ బొడ్డు మోహన్ పోత్తూరి బాపిరాజు యరకరాజు సత్యహరిహరరాజు ఇందుకూరి రామలింగరాజు పెద్దేటి తేజ చెరుకూరి కృష్ణంరాజు రాట్నాల సత్యనారాయణ బూత్ ఏజెంట్లు కుటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలుపెరగని ప్రశ్నించే గొంతుక మూలివెంగయ్య

**మెట్ట ప్రాంత రైతులకు అండాదండా అన్ని ఆయనే**
**తన చిరకాల కళ మెట్ట పొలాల్లో సోమశిల జలాలు పరవళ్లు**
**హై లెవెల్ కెనాల్ పూర్తిచేసి మెట్ట ప్రాంతరైతులకు సాగుత్రాగు నీరివ్వాలి**

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :

అతనొక సాధారణ వ్యక్తి.. వెనుకపడ్డ మెట్ట ప్రాంత రైతుల కోసం తన శక్తి వంచన కృషిచేసి అహర్నిశలు మెట్ట ప్రాంత రైతుల యొక్క జీవనోపాధిపై వారు పడుతున్న కష్టాలను ప్రభుత్వాల చెంతకు దరిచేర్చే దిశగా ప్రతినిత్యం అడుగులు వేస్తూ.. సామాన్యుడి పట్ల అండగా.. దండగా..నిలబడి నిత్యం ప్రజల కోసం పరితపిస్తూ తన 40 ఏళ్ల పోరాట ఉద్యమ జీవితాన్ని మెట్ట ప్రాంత రైతులకు సేవకే అంకితం చేస్తూ .. కష్టం వచ్చింది అని తన వద్దకు చేరిన ప్రతి సామాన్య మానవుడికి అందుబాటులో ఉంటూ.. ప్రజాసేవకే తన జీవితం అంకితం అంటూ నిలబడ్డాడు.. నిలబడుతూ వచ్చారు. ఆ ఉద్యమకారుడు మరెవరో కాదు మర్రిపాడు మండల రైతుసంఘం నాయకుడు మూలివెంగయ్య అని చెప్పుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. మర్రిపాడు మండలం అసలే జిల్లాలోకల్లా వెనుకబడిన మండలం సరైన నీటి వనరులు  లేక వలసలు వెళ్లిన గ్రామాలు లేకపోలేదు. అదే మండలం భీమవరం గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకులు మూలివెంగయ్య అనే



ఉద్యమకారుడు మండలంలో తనకు ఊహ తెలిసినప్పటినుండి రైతుల పడుతున్న కష్టనష్టాలను తన ప్రశ్నించే గొంతుకతో ప్రభుత్వాలకు వినపడేలా పలు ఉద్యమాలు నిరసనలు రూపంలో తెలిపిన సందర్భాలు లేకపోలేదు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ ద్వారా మెట్ట ప్రాంత రైతులైన మర్రిపాడు మండల వాసులకు సాగునీటిని అందించేందుకు మొదలుపెట్టిన ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు నీరు అందించాలని పలుమార్లు ఉద్యమాలు నిరసనలు మరియు ప్రభుత్వాల పెద్దల యొక్క దృష్టికి చేర్చే దిశగా ఆయన ప్రముఖ పాత్ర పోషించిన ఘటనలు మరువలేనివి. ఏమీ ఆశించకుండా ప్రజల కోసమే ప్రజల బాగోగుల కోసమే అనునిత్యం శ్రమిస్తూ వారి గురించి ఆలోచిస్తూ ఉండటం అందరివల్ల సాధ్యపడని విషయమే అని చెప్పుకోవచ్చు. గత ప్రభుత్వాల మాదిరి కాకుండా ప్రస్తుత మంత్రి నారా లోకేష్ యువకగళం పాదయాత్రలో ఇచ్చిన హామీల ప్రకారం హై లెవెల్ కెనాల్ పనులను సత్వరమే పూర్తి చేసి ఇచ్చిన మాట ప్రకారం మెట్ట ప్రాంత రైతులకు సాగునీరుని అందించే దిశగా అడుగులు వేయాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని తన ప్రశ్నించే గొంతుకతో డిమాండ్ చేస్తున్నారు. వారికి అండగా మండల పెట్టప్రాంత రైతులు పూర్తి మద్దతు తెలుపుతూ ఆయన వెంటే మా పయనం అంటూ మెట్టప్రాంత రైతులు ఆయన వెంట అడుగులు వేస్తూ ఉన్నారు. మెట్ట ప్రాంత రైతుల యొక్క ఆశైన సాగుత్రాగునీరు  అందించి రైతుల దృష్టిలో పాలకులు చిరస్థాయిగా నిలిచిపోతారో..? లేక గత ప్రభుత్వాల మాదిరే కాలయాపన చేస్తూ సద్ది పుచ్చుకుంటారో వేచి చూడాలి మరి.!

# ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండాలి

మండల వ్యవసాయ అధికారి ఎస్ . రామమోహన్



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో

మర్రిపాడు మండలంలోని మర్రిపాడు మరియు పల్లవోలు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో సమావేశం నిర్వహించి ప్రతి రైతు రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి  రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఎస్ . రామమోహన్ తెలియజేశారు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న అన్ని పథకాలలో రాయితీలు వర్తిస్తాయని  ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో  ఏ ఈ ఓ కె వెంకటేశ్వర్లు  వి ఎ ఎ లు లహరి,సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# జెండర్ మానవుల అభివృద్ధిపై డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు








అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జెండర్ మానవ అభివృద్ధి పై డ్వాక్రా మహిళలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వెలుగు ప్రాజెక్టు ద్వారా సెర్ప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీ అశోక్ భరత్ హెచ్ఆర్ డిపిఎం, వి బి ఆర్ రాయ్ పెన్షన్స్ ఇన్సూరెన్స్ డిపిఎం, అనిల్ కుమార్ హెచ్డి జెండర్ యాంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు వెలుగు ప్రాజెక్టు ద్వారా మహిళలు ఆర్థికపరమైన అభివృద్ధిని, ఆర్థికపరమైన వెసులుబాటు కలిగి ఆర్థిక అభివృద్ధిని సాధించారని తెలియజేశారు. ఆర్థికపరమైన వృద్ధితోపాటు సామాజికపరమైన వృద్ధిని సాధించాలనే ఉద్దేశంతో జెండర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడమైనదని, మానవ వృద్ధిలో భాగంగా అనగా ఆహారం, పోషణ, ఆరోగ్యం, త్రాగునీరు, ఇవి ప్రజలకు అందుబాటులో ఉంటే ఆరోగ్యకరమైన వృద్ధిని సాధించినట్లు అవుతుందని అందుకే డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించి ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని శిక్షణ ఇచ్చి ఈరోజు సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సూర్యకుమారి, వెలుగు సీసీలు, మండల మహిళా సమాఖ్య కార్యవర్గం, వివో లు,వీఎవోలు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్డీవో ని కలిసిన శేషం.సుదర్శన్



అక్షరవిజేత,ఆత్మకూరు, నెల్లూరు బ్యూరో :

నెల్లూరు జిల్లా ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పావని గారిని వారి కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ కలిసి పలు సమస్యల మీద వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు శేషం.సుదర్శన్ మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి భూములకు సంబంధించి అవకతవకలపై ఉన్నటువంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించి పురోగతి సాధించాలని శేషం.సుదర్శన్ పేర్కొన్నారు.అంతే కాకుండా డివిజన్ స్థాయిలో ఉన్నటువంటి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంబంధించిన త్రైమాసిక సమీక్షలు జరపడం లేదని వాటికి సంబంధించి అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చి పురోగతి సాధించాలని వివరణ ఇచ్చారు.అలాగే ప్రతినెలా జరిగే పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాలకు సంబధిత అధికారులు అందరూ హాజరు కావడం లేదని హాజరు కానీ వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మరియు ఆ మీటింగ్స్ కి సంబంధించిన మినిట్స్ రికార్డు చేయాలని ఆ సమావేశాలలో వచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలని జారి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులకు కొప్పాల రఘు,విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు కూరపాటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# మావుళ్ళమ్మ అమ్మవారి హుండీలెక్కింపు(రూ.91,95,041)



అక్షరవిజేత,భీమవరం:

మావుళ్ళమ్మ అమ్మవారి  హుండీ తెరచి లెక్కించగా 46 రోజులకు కాలానికి  వచ్చిన ఆదాయం భక్తులు హుండీల  ద్వారా మొత్తం ఆదాయం రూ.91,95,041./ అక్షరాలా తొంబై ఒక లక్ష తొంబై ఐదు వేల నలభై ఒక రూపాయలు,బం గారం  69 గ్రాములు,వెండి 315 గ్రాములు మరియు  పలు దేశముల విదేశీ కరెన్సి శ్రీ అమ్మవారికి హుండీల ద్వారా సమర్పించుకున్నారు.ఈ  లెక్కింపులో  ఆలయ ప్రధానా ర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ,తనిఖీదారివారు వి వెంకటేశ్వరరావు, ఈఓ కర్రీ శ్రీనివాస్ దండు.కృష్ణం రాజు

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ రీజనల్ మేనేజర్ ఎస్.గురువయ్య చీఫ్ మేనేజర్ జి శ్రీనివాస్ రాజు బ్యాంకు సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది

ఆలయ సిబ్బంది పాల్గొన్నా రని  ఆలయ సహాయ కమీ షనర్ కార్యనిర్వహణదికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలి పారు.



# కుటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి





అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం మాజీ ఆర్థిక శాఖ మాత్యులు యనమల రామకృష్ణుడు , తుని నియోజకవర్గ శాసనసభ్యురాలు యనమల దివ్య నాయకత్వంలో తొండంగి మండలం ఇంఛార్జి యనమల రాజేష్ ఆధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ



కూటమి అభ్యర్థి పేరాబత్తులు రాజశేఖర్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కోటనందూరు మండలం, కే ఇ చిన్నయ్య పాలెం గ్రాడ్యుయేట్స్ ఓటర్ల తో సమావేశమై అనంతరం డోర్ టు డోర్ గ్రాడ్యుయేట్స్ ఓటర్లను ఓట్లను అభ్యర్థి%శీ%చిన తుని నియోజకవర్గ పరిశీలకురాలు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, పార్వతీపురం మాజీ ఎం ఎల్ ఏ బొబ్బిలి చిరంజీవి, సర్పంచి అంకమ్మ రెడ్డి రమేష్ ,మాజీ సర్పంచి గాడి రాజబాబు ,సుర్ల లోవరాజు, తుని ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ గంటల చిన్న రావు,మాజీ కౌన్సిలర్ గణేష్ ,అప్పల నాయుడు మాష్టరు, చింతామనిడి అబ్బాయిగారు,అరిగెల నరసింహం, మాజీ ఎంపీటీసీ లోవరాజు,గోవింద,ఇనుగంటి సత్యనారాయణ, తొండంగి సూర్యప్రకాశరావు, గోవిందు, మార్కండేయులు, మోతుకు వెంకటేష్ ,మాజీ ఎం పి పి డి చిరంజీవి, నియోజకవర్గ కూటమినాయకులు పాల్గొన్నారు.






## ఎన్రోల్మెంట్ పెంచడంలో అంగన్వాడీ కార్యకర్త ముఖ్యపాత్ర

**జిల్లా అధికారి ఎస్తేరు రాణి.**

గోపాలపురం అక్షర విజేత,

పిల్లల ఎన్రోల్మెంట్ పెంచడంలో అంగన్వాడీ కార్యకర్త ప్రధాన భూమిక పోషించాలని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ జిసిడిఓ ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ ఎస్తేరు రాణి అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలపురంలోస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "జ్ఞానజ్యోతి" కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు 6వ రోజు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాసరావు, అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా సెక్టోరిల్ ఆఫీసర్ జిసిడిఓ,ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ డి.ఎస్తేరు రాణి మాట్లాడుతూ ఎన్రోల్మెంట్ పెంచడంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాలని, 6 రోజులు నేర్చుకున్న యాక్టివిటీస్ ప్రైమరీ స్థాయికి వెళ్ళేటప్పటికి వ్రాయటం, చదవడం నేర్పించాలని తెలిపారు. అంగనవాడి టీచర్స్ ఎంతో సంతోషంగా, ఆటపాటలతో మనోల్లాసంతో గడిపారని, ప్రతీ అంగన్వాడీ కార్యకర్త ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అంగన్వాడీ టీచర్ శక్తిలా పనిచేయాలని అన్నారు. శిక్షణలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ,

ఈసీసీ డే, నిర్వహణ,పుట్టినరోజు వేడుకలు నిర్వహణ, బోధనోపకరణాల తయారీ మొదలగునవి నిర్వహణ తీరు, ఆహ్లాదకరంగా ఉందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఏ మహేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ మెరపల నాగేశ్వరరావు, ఉచ్చుల బాలాజీ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్ జె వి రమణ, విజయ్ కుమారి, అంగన్వాడీ టీచర్స్, సీఆర్పీలు కొయ్య నాగరాజు, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




## విచక్షణారహితంగా... పురుగుమందులు వాడరాదు



గోపాలపురం,అక్షర విజేత

రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వినియోగించవద్దని కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం కీటక విభాగ శాస్త్రవేత్త విజయ ప్రసాద్ తెలిపారు. పొలం పిలుస్తుంది. కార్యక్రమం జగన్నాధపురం, భీమోలు గ్రామాలలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో సమావేశానికి శాస్త్రవేత్త విజయ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. పంటల సాగు విధానంలో సమగ్ర సస్యరక్షణ, అతి ప్రధానం అని రైతులు మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ అధికారులు శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ వ్యవసాయం చేయాలని కోరారు. ఎప్పుడైతే పైరును ప్రతిరోజు పరిశీలిస్తామో పైరు ఆరోగ్యం మీద అవగాహన పెరుగుతుందని, ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటే సమయంలో మాత్రమే సస్రక్షణ చర్యలు చేపట్టాలని, ఏదో ఒక మూలన కొంతమేర పురుగులు తెగుళ్ల వల్ల నష్టం వాటి ల్లినప్పుడు కంగారుపడి అధిక ధరలకు పురుగు మందులు, ప్రకృతిలో సహజంగా దొరికే వేప పిండి, వేప నూనె వంటి ఉత్పత్తులను వాడి పురుగులను నియంత్రించవచ్చని తెలిపారు. సమగ్ర సస్యరక్షణలో ఏర పం, జీవ నియంత్రణ కారకాలను, పొలంగట్లపై కలుపు నివారణ చేపట్టాలని, లింగాకర్షక బుట్టలు, దీపపు ఎరలు పెట్టీ పురుగులపై నిఘా ఉంచాలని, పర్యావరణ కాలుష్యం తగ్గించుటతోపాటు రైతుకు సాగు ఖర్చును తగ్గిస్తూ ఆరోగ్యవంతమైన పంటను పండించడానిక నికర ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బి రాజారావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతి రైతు సేవా కేంద్రంలో ఇస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో పథకాలు లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుందని, పొలం ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతు ఆధార్ రైతు సేవ కేంద్రం కు తీసుకొని వెళ్లాలని ఒక రైతుకు ఎన్ని రెవెన్యూ గ్రామాలలోనూ, ఎన్ని మండలాలలోను, ఎన్ని జిల్లాల్లో పొలం ఉన్నప్పటికీ ఏదో ఒక రెవెన్యూ గ్రామంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. ఉధ్యాన శాఖకు సంబంధించి తుంపర్ల సేద్యం, శాశ్వత పందిరిలో కూరగాయలు వేసుకునే రైతులకు రాయితీలు ఉన్నాయని,ఈపథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు సుజాత, ఉష , దేవరపల్లి ఉద్యాన విస్తరణాధికారి వివేక్, పలువురు రైతులు పాల్గొన్నారు.